ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 23.04.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ కాశ్మీర్ లోని పహెల్గామ్ లో ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో భద్రతపై న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో మంత్రి వర్గ సమావేశం జరుగుతోంది.

**2.** దేశంలో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించడమే తమ ప్రభుత్వ విధానమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు.

**3.** పెహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రయాణికులను తిరిగి స్వస్థలాకు పంపించడానికి ప్రత్యేక రైళ్లు, విమానాలు నడపుతున్నారు.

4. తెలంగాణలో రేపు ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ జిల్లాల్లో ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది.

**CCS MEET EARLY**

జమ్మూ కాశ్మీర్ లోని పహెల్గామ్ లో ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో భద్రతపై న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో మంత్రి వర్గ సమావేశం జరుగుతోంది. హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు

అజిత్ దోవల్, ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో ఉగ్రదాడి నేపధ్యంలో నెలకొన్న పరిస్థితులపై సమీక్షిస్తున్నారు.

**NSD**

**RAJNATH:**

దేశంలో  ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించడమే తమ ప్రభుత్వ విధానమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. పహెల్గామ్ లో నిన్న దాడికి పాల్పడిన వారికి ధీటైన సమాధానం ఇస్తామని, ఎటువంటి అవకాశాన్ని వదలమని ఆయన తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు భారత వైమానిక దళం నిర్వహించిన మాజీ ఎయిర్ మార్షల్ అర్జాన్ సింగ్ స్మారక ఉపన్యాసంలో మాట్లాడుతూ మంత్రి ... ఈ దాడికి కచ్చితంగా సమాధానం ఇస్తామని అన్నారు. పహెల్గామ్ లో జరిగిన దాడిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

**సౌండ్ బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

**NSD**

**J&K-SPL-TRAIN-FLIGHT**

పెహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడుల నేపధ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రయాణికులను స్వస్థలాలకు చేర్చడానికి, అదనపు రద్దీని తగ్గించడానికీ రైల్వే శాఖ ఈరోజు రాత్రి కాత్రా నుండి న్యూఢిల్లీకి వన్ వే ప్రత్యేక రైలును నడపనుంది. ఈ రైలు శ్రీ మాతా వైష్ణవ్ కాత్రా స్టేషన్ నుండి రాత్రి 9 గంటల 20 నిమిషాలకు బయలుదేరుతుంది. ప్రయాణీకుల సదుపాయం కోసం రైల్వే శాఖ జమ్మూ తావీ స్టేషన్ కు  0191-27470116, శ్రీ మాతా వైష్ణవ్ కాత్రా స్టేషన్ కు  01991-234876, ఉదంపూర్ స్టేషన్ కు  7717306616 హెల్ప్ లైన్ నంబర్లను కూడా జారీ చేశాయి. అలాగే శ్రీనగర్ నుండి ఢిల్లీకి, ముంబైకి నాలుగు ప్రత్యేక విమానాలు కూడా నడుపుతున్నారు. అవసరమైతే అదనపు విమానాలు కూడా సిద్ధం చేస్తున్నారు.

**NSD**

**J&K –HM-UPDATE:**

జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి పట్ల ప్రతి భారతీయుడు తమ బంధుమిత్రులను కోల్పోయినట్లు బాధ పడుతున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడుల్లో అమాయకులను పొట్టన పెట్టుకున్న వారిని ఉపేక్షించేది లేదని దేశ ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు. శ్రీనగర్ లోని పోలీస్ కంట్రోల్ రూం వద్ద ఉంచిన మృతదేహాలకు అమిత్ షా పుష్పాంజలి ఘటించారు. భారత్ - ఉగ్రవాదానికి తలవంచదని, ఈ పిరికి చర్య లాంటి ఉగ్రదాడికి పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ లోని ఉగ్రదాడి జరిగిన బైసరన్ లో మంత్రి ప్రస్తుత పరిస్థితిని, అనంతనాగ్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని హోం మంత్రి అడిగి తెలుసుకున్నారు.

**NSD**

**CABA-MEETING**

కేంద్ర పురావస్తు సలహా మండలి 38వ సమావేశం కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన న్యూఢిల్లీలోని భారత మండపంలో జరుగుతోంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మంత్రి... దేశ వారసత్వం, చారిత్రక కట్టడాలను పరిరక్షించడంలో భారత పురావస్తు సర్వే నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తుందని చెప్పారు.

**NSD**

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**TUR PROCUREMENT**

2024-25 సంవత్సరానికి కంది, మినుము, పెసర పప్పు ధాన్యాలకు ఉత్పత్తితో వంద

శాతానికి సమానమైన మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దేశీయంగా పప్పు ధాన్యాల ఉత్పత్తి పెంచడంలో రైతులను ప్రోత్సహించడానికి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గడ్, గుజరాత్, హర్యానా, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ లలో ఖరీఫ్ 2024-25 సీజన్ లలో మద్దతు ధర పథకం కింద 13.22 లక్షల మెట్రిక్ టన్నుల కంది పప్పు సేకరణకు ఆమోదం తెలిపారు. నాఫెడ్, NCCF ద్వారా కనీస మద్దతు ధరకు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణలలో ఈ పప్పు ధాన్యాల సేకరణ జరుగుతోంది.

**NSD**

**STARTUPS:**

అంకుర పరిశ్రమలు వాణిజ్యపరంగా విజయవంతం కావాల్సిన అవసరం ఉందని , శాస్త్రీయ పరిశోధన ఫలాలు సామాన్య ప్రజలకు చేరేలా చూడాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి శాస్త్రవేత్తలను కోరారు. ఈరోజు హైదరాబాద్‌లో చివరి రోజున CSIR స్టార్టప్ కాన్ క్లేవ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ... నిర్దిష్ట వస్తు జ్ఞానానికి , బదులుగా మౌలిక జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పరిశోధనలో వాణిజ్య పరమైన విజయం ప్రధానమని, పరిశోధన ప్రయోజనాలు ప్రజలకు చేరుకు నేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. పురాతన విజ్ఞానాన్ని తెలుసుకోవాలని, పరిశోధనలలో కృత్రిమ మేధ ఎక్కువగా ఉపయోగించుకోవడంపై దృష్టి పెట్టాలని పార్లమెంట్ సభ్యుడు యువ శాస్త్రవేత్తలను కోరారు.

**(సౌండ్ బైట్- కొండా విస్వేశ్వర్ రెడ్డి)**

పలు అంకుర పరిశ్రమల ప్రతినిధులు ఈ సందర్భంగా తమ ఆలోచనలను పంచుకున్నారు. అంతకుముందు, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు ఈ సమావేశం నివాళులు అర్పించింది.

**-----MSL**
**UPSC - సాయి శివాని**

క్రమశిక్షణ, ప్రణాళిక, సాధించాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది తెలంగాణలోని, వరంగల్ జిల్లాకు చెందిన సాయి శివాని. జాతీయ స్థాయిలో సివిల్స్ లో 11వ ర్యాంకు సాధించి రెండు తెలుగు రాష్ట్రాలలో టాపర్ గా నిలిచింది. 2022లో తొలిసారి ప్రిలిమ్స్ లో అనుకున్న ఫలితం సాధించలేకపోయినా , రెండవ ప్రయత్నంలో సివిల్స్ లో దేశంలోనే 11వ ర్యాంకు సాధించి సత్తా చాటింది. తన విజయ రహస్యాన్ని సాయి శివాని ఆకాశవాణి ప్రతినిధి వీణా వాణితో చెబుతూ....

**సౌండ్ బైట్... సాయి శివాని సివిల్స్ 11వ ర్యాంకర్**

**పిటిసి, వరంగల్**

**HEATWAVE:**
తెలంగాణలో రోజు వారి పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణ స్టేట్ ప్లానింగ్ సొసైటీ TGDPS అందించిన సమాచారం ప్రకారం తెలంగాణలోని 9 జిల్లాల్లో నిన్న ఒక్కరోజే 44 డిగ్రీల సెల్సియస్ కు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలుస్తోంది. అత్యధిక ఉష్ణోగ్రత నిర్మల్ జిల్లాలోని దస్తూరాబాద్ లో 44.5 డిగ్రీల సెల్సియస్. ఆదిలాబాద్ జిల్లాలోని మావల, నిజామాబాద్ జిల్లాలోని మెండోరా లో 44.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మంచిర్యాల జిల్లాలోని భీమారంలో అత్యధిక ఉష్ణోగ్రత 44.3 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహదేవ్ పూర్ లో 44.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలోని మిగతా 24 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ గా ఉన్నాయి. ఇదిలా ఉండగా, తెలంగాణలో రేపు ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మిగతా జిల్లాలకు పసుపు రంగు అలర్ట్ జారీ చేశారు.

PN

DAY IPL:

ఐపిఎల్ క్రికెట్ లో ఈరోజు ఉప్పల్ లోని రాజీవ్ గాంధి అంతర్జాతీయ స్టేడియంలో సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు జరిగే మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు, ముంబై ఇండియన్ జట్టుతో తలపడుతుంది. లక్నో లోని ఎకానా స్టేడియంలో గత రాత్రి జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించింది.

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**SANJIO EP-I 23.04.2025**

**CCS MEET EARLY**

The meeting of the Cabinet Committee on Security is underway at the Prime Minister's residence in New Delhi over the terror attack at Pahalgam in Jammu and Kashmir. The meeting chaired by Prime Minister Narendra Modi is being attended by Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, External Affairs Minister Dr S Jainshankar, NSA Ajit Doval and others. During the meeting, CCS will take stock of the situation.

Meanwhile, External Affairs Ministry is expected to hold a press briefing later this evening.

**<><>DIWAKER/PRIYA/PHONE/1841**

**SANJIO::RZ EP-I 23.04.2025**

**J&K-SPL-TRAIN-FLIGHT**

In view of the terror attacks in Jammu and Kashmir's Pahalgam, the Indian Railways will run a one-way special train from Katra to New Delhi tonight to assist the stranded passengers and accommodate the extra rush. The train will originate from Sri Mata Vaishno Devi Katra station at nine hours twenty minutes. Railways has also issued helpline numbers to facilitate the passengers. These are 0191-27470116 for Jammu Tawi Station, 01991-234876 for Sri Mata Vaishno Devi Katra Station and 7717306616 for Udhampur Station.

In view of the attack, four special flights from Srinagar to Delhi and

Mumbai have been arranged today, with additional flights on standby for tourist evacuation as needed. Civil Aviation Minister Ram Mohan Naidu discussed the situation with Home Minister Amit Shah and is monitoring developments round the clock.

Meanwhile, The Jammu-Srinagar National Highway (NH44) is still closed for vehicular movement, as restoration work is currently underway.

**<><><> N. GULSHAN RAINA/ JAMMU/ MAIL/BHANU/RAHISUDDIEN/ 1637 HRS.**

**J&K-HM-UPDATE:**

Union Home Minister Amit Shah has said that every Indian feels the pain of losing their loved ones in the terrorist attack in Pahalgam in South Kashmir's Anantnag district in Kashmir. He assured all these families and the entire country that these terrorists who killed innocent people, will not be spared at all. He laid floral wreaths over the bodies of the deceased at Police Control Room in Srinagar. Home Minister said with a heavy heart, paid last respects to the deceased of the Pahalgam terror attack. He said Bharat will not bend to terror and added the culprits of this dastardly terror attack will not be spared. The Home Minister today took firsthand account of the situation at the attack site in Baisaran forest area of Jammu and Kashmir. He also enquired about the health condition of injured people at Government Medical College Anantnag Hospital.

**SANJIO EP-I 23.04.2025**

**REV. RAJNATH**

Defence Minister Rajnath Singh today said that the perpetrators of the Pahalgam attack will soon face a loud and clear response. Addressing a memorial lecture on Marshal of the Indian Air Force Arjan Singh in New Delhi, Mr. Singh reiterated India's zero-tolerance policy against terrorism. He said government will leave no stone unturned to give a befitting reply to those responsible for Pahalgam attack. Addressing a memorial lecture on Marshal of the Indian Air Force Arjan Singh in New Delhi today, the Defence Minister said that all necessary steps will be taken to counter this attack. Condemning the terrorist attack in Pahalgam, Mr Singh extended his condolences to the bereaved families.

**(S/B RAJNATH)**

The Defence Minister underlined that India is such an ancient civilization and such a vast country that it cannot be intimidated by any such terrorist activities. The response to such actions will be seen by those responsible in a resounding manner in the coming times.

**<><>PALLAVI/1803 HRS**